## అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల విషయాలను ప్రభుత్వ దృష్టికి తెచ్చుట (రూల్ 74)

పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజా ప్రతినిధులైన శాసనసభా సభ్యులకు విమర్శనాత్మక పరిశీలనా విధులు ఉన్నాయి. శాసనసభ సభ్యులు ప్రశ్నలు వాయిదా ప్రతిపాదనలు, అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల విషయాలను ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకు నోటీసులు, అర్థగంట చర్చలు, సంగ్రహ చర్చలు వంటి సాధనాలతో విమర్శనాత్మక విధులను నిర్వహిస్తారు. ఈ విషయాల్లో సభ్యులకు అనేక అవకాశాలు ఉన్నాయి. అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల విషయాల చర్చకు నోటీసులు ఇచ్చి సభ్యులు వాటిని ప్రభుత్వ దృష్టికి తెస్తారు. ప్రజల ఇబ్బందులను తొలగించటానికి, అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయటానికి తగిన చర్యలను తీసుకోవాలని అందులో ప్రభుత్వాన్ని కోర్తారు. సభాపతి అనుమతితో ఏ సభ్యుడైనా ప్రజా ప్రాముఖ్యం గల ఏ విషయాన్నైనా మంత్రి ద ృష్టికి తీసుకురావచ్చు. మంత్రి దానిపై సంగ్రహ ప్రకటన చేస్తారు.

### నోటీసు :

సభ్యుడు అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల విషయాలను మంత్రి ద ృష్టికి తెచ్చే నిమిత్తం నోటీసు ఇవ్వవచ్చు నోటీసు లిఖితపూర్వకంగా ఉండాలి. కార్యదర్శిని సంబోధించి ఇవ్వాలి. వీటి కోసం ప్రమాణీకరించిన నోటీసు ఫారాలను సభ్యులకు అందజేస్తారు.

కార్యక్రమ పట్టికలో ఆ విధంగా నోటీసు ఇచ్చిన అయిదు మంది కంటే ఎక్కువ మంది సభ్యుల పేర్లను చూపరు. అటువంటివి రెండింటికంటే ఎక్కువ విషయాలను - ఒక రోజు సమావేశంలో తీసుకురాకూడదు.

కార్యక్రమ పట్టికలో ఈ అంశం క్రింద ఉన్న పేర్లలో మొదటి సభ్యుని పేరును సభాపతి పిలిచినప్పుడు, ఆయన ఆ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువస్తారు. మొదటి పేరుగల సభ్యులు సభలో ఆ సమయమందు లేకున్నా ఆ తరువాతి పేరుగల సభ్యుడు ఆ విషయాన్ని మంత్రి దృష్టికి తెస్తారు. ఆ పై మంత్రి ప్రకటన చేస్తూ విషయాన్ని వివరించి చెపుతారు. అయితే ఆ సందర్భంలో చర్చకు అనుమతించరు. సభాపతి, వివరణల నిమిత్తం ప్రశ్న అడుగుటకు అట్టి సభ్యులను అనుమతింపవచ్చు.

4

# ఆంధ్రప్రదేశ్
# శాసన సభ కార్య విధానం
# సంపుటి

## అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల విషయాలను ప్రభుత్వ దృష్టికి తెచ్చుట




ఆంధ్రప్రదేశ్ శాసన మండలి
సచివాలయం, వెలగపూడి, అమరావతి.